# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది. **27-04-2007** శుక్రవారము ఉదయం గం.**10.30** ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: **19-04-2007.** విజయవాడ నగరపాలక సంస్థ.

ఎ జెం డా

**1/1 -** ది.**23-03-2007** శుక్రవారము ఉదయం గం.**10.30** ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధ్రువపర్చుట గురించి.

**2/2 -** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని **122**వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/3 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ వ్యాపార మరియు ఇతర కార్యకలాపాల నిర్వహణకై సెక్షన్లు 516, 521, 539 మరియు 623 ప్రకారము లైసెన్సు పొందవలసియున్నది. సదరు లైసెన్సుల మంజూరుకై సెక్షన్ 622 (2) ప్రకారము లైసెన్సు ఫీజులను కమీషనరు గారిచే నిర్ణయించబడి కౌన్సిలు వారి అనుమతి పొందవలసియున్నది. ప్రస్తుతము అమలులోవున్న డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ది.1-04-2004 నుండి అమలగునట్లుగా తీర్మానము నెం.384, ది.24-02-2004 ద్వారా ఆమోదము పొందియున్నది. సదరు రేట్లను నిర్ణయించి మూడు సంవత్సరముల కాలము అయినందున వాటిని మరలా రివైజ్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. అందువలన ది.1-04-2007 నుండి మూడు సంవత్సరములపాటు అమలులో ఉండునట్లుగా అనగా ది.31-03-2010 వరకు ఇందుతో జతపరచిన రేట్ల ప్రకారము 50 శాతము పెంపుదల సూచిస్తూ కొన్ని (30) ట్రేడ్‌ల వృత్తులపై ఏ విధమైన పెంపుదల లేకుండా ప్రతిపాదించుచూ ఆమోదము కొర్కై ఉంచబడిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (Rc.F3-57351/2005)
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.567, తేది: 08-02-2007 మరియు తీర్మానము నెం.572, తేది: 23-03-2007 లందు వాయిదా వేయడమైనది).

**4/4 -** గౌ॥ కార్పొరేటర్ శ్రీమతి డి.వెంకట మహాలక్ష్మి (**41**వ వార్డు) గారు దళిత క్రైస్తవ కల్చరల్ మరియు వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, బాప్టిస్ట్‌పాలెం, పెజ్జోనిపేట, విజయవాడ వారి తరపున శ్రీ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహము ప్రతిష్ఠాపనకు ఈ క్రింది తెలియజేసిన ఏదైనా ఒక స్థలములో అనుమతి కోరుచూ మునిసిపల్ కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి దాఖలు చేసుకొన్న దరఖాస్తు చదవడమైనది.

ప్రతిపాదిత స్థలము :-

1. పప్పుల మిల్లు సెంటర్‌లోని క్రీస్తు దేవాలయము గోడ ప్రక్కన
2. తమిళ పాఠశాల గోడ ప్రక్కన గల ఖాళీ స్థలము
3. సి.కె.రెడ్డి రోడ్డులో గల బాప్టిస్ట్ చర్చి ఎదురుగా గల బస్ స్టాపు ప్రక్కన.
4. జవహర్ వంతెన చివర జి.యస్.రాజు రోడ్డు, జింఖానా రోటరీ క్లబ్ ఎదురుగా వున్న డివైడర్ చివర.

అందుపై సదరు దరఖాస్తులను పరిశీలించి ప్రతిపాదిత పై మూడు స్థలములు సి.కె.రెడ్డి రోడ్డు మార్జిను లోనివి అనియూ, ఈ రోడ్డు అంచు వరకూ బి.టి. ఫార్మేషన్ ఉండుట వలన సామాన్య ప్రజలు నడుచుటకు మరియు వాహనములు రాక పోకలకు యిబ్బంది కలుగుననియూ మరియు **4**వ ప్రతిపాదిత స్థలము జింఖానా రోటరీ క్లబ్ సెంటర్, జి.యస్.రాజు రోడ్డులో గల సెంట్రల్ ఐల్యాండ్‌లో నగరపాలక సంస్థ వారు

గ్రీనరీ అభివృద్ధి చేసియున్నందున మరియు ఈ ప్రదేశము రద్దీగా వుండు నాలుగు రోడ్ల కూడలి అయివున్నందున సదరు ప్రతిపాదన ట్రాఫిక్‌కు ఆటంకము కలుగుటకు అవకాశము యున్నదని తెలిపిన నోటు చదవడమైనది.

ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్.నెం.**55**, ది.**8-4-03** నాటి ఉత్తర్వులు ప్రకారము ట్రాఫిక్ రద్దీ కూడలిలో, మెయిన్ రోడ్లపై విగ్రహ ప్రతిష్టాపన చేయరాదనియూ, అట్లు అవసరము యున్నచో పోలీస్ డిపార్టు మెంట్, ఉడా, ట్రాన్స్‌కో వారి వద్ద నుండి నిరభ్యంతర ధృవీకరణ సర్టిఫికెట్లను సమర్పించిన తదుపరి కౌన్సిల్ వారి ఆమోదముతో ప్రభుత్వము వారి అనుమతి పొంది ప్రతిష్టాపన చేయవలసియున్నదని తెలియజేయుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి**7-20493/2007**).

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**577**, తేది: **23-03-2007** నందు వాయిదా వేయడమైనది)

**5/5** - ది.**6-12-2000** తేది జి.ఓ.యం.యస్. నెం.**187** గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులలో జారీ చేయబడిన లా ఆఫీసర్స్ (అపాయింట్‌మెంట్ అండ్ కండీషన్స్ ఆఫ్ సర్వీస్) ఇన్‌స్ట్రక్షన్స్‌ను చదవడమైనది.

పై జి.ఓ.లోని ఇన్‌స్ట్రక్షన్ నెం.**3**లోని **1**వ మరియు **2**(బి) సబ్-ఇన్‌స్ట్రక్షన్‌లను సవరించుచూ మరియు **2** (ఎ) సబ్-ఇన్‌స్ట్రక్షన్‌ను తొలగిస్తూ జారీ చేసిన జి.ఓ.(ఆర్.టి.)నెం.**168**, లా(ఎల్-**1**), తేది:**24-1-2007**ను చదువుతూ సదరు జి.ఓ.ను కౌన్సిల్ వారి సమాచారము నిమిత్తము ఉంచడమైనది. (ఆర్.సి.ఎల్.**3-35684/93**).

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**582**, తేది: **23-03-2007** నందు వాయిదా వేయడమైనది)

**6/6** - స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.**5**, ది.**13-04-2007**ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన దమ్మాలపాటి రామారావు షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఖాళీగా వున్న షాపు నెంబర్లు: **7, 8, 11** మరియు **18**లను కేటాయించవలసినదిగా శ్రీ బి.విజయకుమార్ మరియు శ్రీ షేక్ అబ్దుల్ బాషాలు కోరియున్నారు.

ఇందుపై తెలియచేయునది ఏమనగా దమ్మాలపాటి రామారావు షాపింగ్ కాంప్లెక్స్‌లోని **7, 8, 11** మరియు **18** షాపులు ఖాళీగా ఉన్నవి. సదరు షాపులు కేటాయించవలసినదిగా కోరుచూ దరఖాస్తుదారులు ఆఫీసు వారు నిర్ణయించిన విధముగా గుడ్‌విల్ మరియు సెక్యూరిటీ డిపాజిట్టులు ఈ క్రింది విధముగా చెల్లించియున్నారు.

| షాపు నెం. | దరఖాస్తుదారుని పేరు | షాపు విస్తీర్ణం | చ.అ.నకు రేటు | అద్దె రూ.లలో | చెల్లించిన గుడ్‌విల్ రూ. | చెల్లించిన సెక్యూరిటీ డిపాజిట్టు రూ.లలో |
|---|---|---|---|---|---|---|
| 7 | బి.విజయ కుమార్ | 94.22 | 5 | 500 | 13000 | 3000 |
| 8 | బి.విజయ కుమార్ | 94.22 | 5 | 500 | 13000 | 3000 |
| 11 | షేక్ అబ్దుల్ బాషా | 94.22 | 5 | 500 | 13000 | 3000 |
| 18 | అబ్దుల్ బాషా | 94.22 | 5 | 500 | 13000 | 3000 |

కావున పై షాపులు దరఖాస్తుదారులకు స్వాధీనపరచుకొన్న తేదీ నుండి **3** సంవత్సరములపాటు లీజుకిచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. అందుపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.**5**, తేది: **13-4-2007** నందు ప్రతిపాదన తిరస్కరించుచూ షాపుల లీజును ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించవలసినదిగా తీర్మానించియున్నారు.

అందుపై తెలియచేయునది ఏమనగా సదరు షాపులు చాలా కాలము నుండి ఖాళీగా ఉన్నవి. ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ మరియు సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించినందున సదరు షాపులను పైన తెలిపిన విధముగా మూడు సంవత్సరములపాటు లీజుకిచ్చు విషయములో స్థాయీ సంఘము వారు చేసిన తీర్మానముపై తగు నిర్ణయము చేయుటకుగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ**6-3080/97**).

**7/7** – విజయవాడ నగరము నందు బి.ఆర్.టి.ఎస్., కారిడార్ ఏర్పాటు చేయు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వము వారి పరిశీలనలో ఉండి అనుమతి మంజూరు అవకాశమున్నందున సదరు బి.ఆర్.టి.యస్. కారిడార్‌కు డిపోగానూ మరియు టర్మినల్ స్టేషన్‌గానూ ప్రస్తుతము ఖాళీగా యున్న య. **4.28** సెంట్లు గల భవానీపురం లారీ స్టాండును ఉపయోగించుటకు ఆమోదము కొరకై కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. **(**ఆర్.సి.జి**1-10420/2002).**

**8/8** – విజయవాడ నగరపాలక సంస్థ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రము యందలి వేదికకు ఇరు వైపులా ఉన్న మార్గముల వద్ద **7' x 4'** సైజు గల ''క్షేత్రయ్య'' మరియు ''సిద్దేంద్ర యోగి'' వార్ల చిత్ర పటములు తయారు చేయించి ఏర్పాటు చేయుటకుగాను అనుమతించవలసినదిగా శ్రీ యస్.యస్.వర ప్రసాద్, వైస్-ప్రెసిడెంటు, ది ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్, విజయవాడ వారు కోరియున్నారు. సదరు చిత్రములు తయారు చేయుటకు అగు ఖర్చు రూ.**1,25,000/-**లు **(**అక్షరాల లక్షా ఇరువది ఐదు వేల రూపాయలు మాత్రమే**)** మొత్తమును సెక్రటరీ శ్రీ ఆర్.రవి కుమార్, క్షేత్రయ్య కళా క్షేత్రం, డోర్ నెం.**1-9-1122/**డి**/1,** విద్యా నగర్, హైదరాబాద్ - **44** వారు ఖర్చు భరిస్తామని తెలిపియున్నారని తెలియజేసారు.

కావున సదరు శ్రీ క్షేత్రయ్య మరియు సిద్దేంద్ర యోగి వార్ల చిత్ర పటములను తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రము నందలి వేదికకు ఇరు ప్రక్కల ఉన్న మార్గముల వద్ద ఏర్పాటు చేయుటకుగాను తగు నిర్ణయము తీసుకొనుటకుగాను వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. **(**ఆర్.సి. పి.ఆర్.ఓ.**27419/2007).**

**9/9** – శ్రీ టి.రాంబాబు, జనరల్ మేనేజర్, కేసినేని టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు ఆచార్య రంగా నగర్ యొక్క మెయిన్ రోడ్డు నందలి డోర్ నెం.**40-9-45** నుండి నలందా స్కూలు వరకు గల రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నదనియు; బ్యాంక్ కాలనీ నుండి నలందా స్కూలుకు పోవు రోడ్డు వాహనములతో రద్దీగా ఉండుననియు; రోడ్డు ప్రామాణిక విలువల ప్రకారము సి.సి. రోడ్డు వేయవలసిన అవసరము ఉన్నదనియు; సదరు సి.సి.రోడ్డు వేయుటకు అగు ఖర్చు రూ.**7,44,000/-** తాము భరించగలమనియు మరియు అందులకుగాను ఆ రోడ్డునకు అనగా డోర్ నెం.**40-9-45** నుండి నలందా స్కూలు వరకు గల రోడ్డునకు ''శ్రీ కేసినేని వెంకయ్య రోడ్డు'' గా నామకరణం చేయవలసినదిగా కమీషనర్ గారిని తమ లేఖలో కోరియున్నారు.

ఈ విషయమై కౌన్సిల్ వారి ముందుంచడమేమనగా ఆచార్య రంగా నగర్ డోర్ నెం.**40-9-45** నుండి నలందా స్కూలు వరకు గల రోడ్డు నందు రద్దీ ఎక్కువగా ఉండుట వలన ఈ రోడ్‌ను సి.సి. రోడ్డుగా మార్చినట్లయితే ప్రజలకు చాలా ప్రయోజనకరంగా ఉండును. కావున సి.సి.రోడ్డునకు అగు ఖర్చు రూ.**7,44,000/-**లు కేసినేని టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు భరించుటకు సమ్మతి తెలిపినందున సదరు రోడ్డుకు ''శ్రీ కేసినేని వెంకయ్య రోడ్'' గా నామకరణము చేయు విషయమై తగు నిర్ణయము తీసుకొనుటకు గాను కౌన్సిల్ వారి ముందుంచడమైనది. **(**ఆర్.సి.జి**2-71724/2006).**

**10/10**– పటమటలంక నేతాజీ వీధి ఓనర్స్ అసోసియేషన్ వారు ది.**23-1-2007** తేది గల అర్జీ నందు సిమెంటు రోడ్డుకు అగు ఖర్చులో **30** శాతము కంట్రిబ్యూషన్‌గా రూ.**2,96,700/-**లు చెల్లించుటకు సిద్దముగా వున్నట్లుగానూ మరియు వారి వీధి పేరును అనగా నేతాజీ వీధిని బొబ్బా రంగారావు వీధిగా పేరు మార్పిడి చేయుటకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు నేతాజీ వీధిని బొబ్బా రంగారావు వీధిగా పేరు మార్పిడి విషయముగా సంబంధిత **13**వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కోగంటి విమల కుమారి గారిని ది.**23-3-2007** తేదీ గల ఆఫీసు లేఖలో పై అర్జీ నకలు పంపుచూ అభిప్రాయము కోరగా అందులకు ది.**9-4-2007** తేదీ గల లేఖ నందు కార్పొరేటర్ గారు సదరు నేతాజీ వీధిని ''బొబ్బా రంగారావు వీధి''గా పేరు మార్పిడి చేయుటకు అభ్యంతరము ఏమియూ లేదని తెలిపియున్నారు.

కనుక పటమటలంక లో ప్రస్తుతము ''నేతాజీ వీధి'' గా పిలువబడుచున్న వీధికి సదరు పేరుకు బదులుగా ''బొబ్బా రంగారావు వీధి'' గా పేరు మార్పిడి చేయు విషయమును కౌన్సిల్ వారికి తగు నిర్ణయము కొరకు ఉంచడమైనది. **(**ఆర్.సి.జి**7-23225/2007).**

**11/11**– నగరపాలక సంస్థ ఇది వరలో కొందరు కార్పొరేటర్ల ప్రతిపాదన మేరకు రామలింగేశ్వర నగర్‌లోని ఎన్.టి.ఎస్. నెం.**4**, బ్లాకు నెం.**3** యందు గల స్థలమును క్రైస్తవ మరియు దళిత క్రైస్తవుల స్మశాన వాటికకు, క్రైస్తవ సంఘ ఐక్య వేదిక వారితో చర్చించి మరియు పరిశీలన జరిపి కావలసిన మేరకు మార్కు చేయవలసినదిగా తీర్మానించి యున్న ది.**30-11-2006** గల కౌన్సిల్ వారి తీర్మానము నెం.**845, 847, 848, 849**లను చదవడమైనది.

అందుపై సర్వే రికార్డుల ప్రకారముగా, సదరు స్థలము పటమట గ్రామము ఆర్.యస్.నెం.**43** నందు పార్టు అయి వుండి పోరంబోకు స్థలము అయివున్నదనియూ గతములో విజయవాడ (అర్బన్) మండల రెవిన్యూ అధికారి వారు పటమట ఆర్.ఎస్.నెం.**43** నందు య.**13.62** సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.**46** నందు య.**5.05** సెంట్లు కలిపి మొత్తము య.**18.67** సెంట్లు భూమి కార్పోరేషన్ వారికి అప్పగించియున్నారు.

అందు ప్రతిపాదిత స్థలము **4.52** సెంట్లు అయి వుండి సదరు స్థలము నందు గతములో ఎక్సెల్ ప్లాంటు నిర్మించియున్నారు. కానీ ప్రస్తుతము సదరు ప్లాంటు భూమిపై లేదు. స్థలము ఖాళీగా యుండి పడమర మరియు ఉత్తరము వైపు కొంత భాగము ప్రహరీ గోడ నిర్మించియున్నారు. మరియు చర్చనీయ స్థలము ప్రస్తుతము ఆర్.యస్.నెం.**54/5**లో యున్న హిందూ స్మశాన వాటికకు దక్షిణము వైపున కలదు.

సదరు స్థలము లో లెవల్ ఏరియాలో వుండుట వలన కృష్ణా నదికి వరదలు వచ్చినప్పుడు మునిగి పోవుటకు అవకాశము కలదు.

మరియు నది వెంట ప్రస్తుతము వున్న కరకట్టకు దిగువున మరియొక కరకట్ట నిర్మించు ప్రతిపాదన ప్రభుత్వము వారి పరిశీలనలో వున్నది. మరియు ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారు తయారు చేసిన ప్లాను ప్రకారము రెండవ కరకట్ట ఎలైన్‌మెంట్ సదరు స్థలము గుండా పోవుచున్నది.

కాగా ఇటీవల **14**వ డివిజన్‌లోని గులాబితోట, పడవలరేవు తదితర ప్రాంత ప్రజలు నగరపాలక సంస్థ కార్యాలయమునకు సమర్పించిన మాస్ రిప్రజెంటేషన్‌లో తాము ప్రస్తుతము గల హిందూ స్మశాన వాటికతోనే చాలా ఇబ్బందులు పడుచున్నామనియూ ఇట్టి పరిస్థితులలో ఇదే ప్రాంతములో మరొక క్రిష్టియన్ స్మశాన వాటికకు స్థలము కేటాయించినచో తాము ఇంకనూ ఎక్కువ బాధలు పడవలసివచ్చుననియూ అభ్యంతరము తెలియజేసినారు.

కావున పై విషయములన్నియూ కార్పొరేషన్ వారి ముందు సమాచారము నిమిత్తము మరియు తగు నిర్ణయము కొరకు ఉంచడమైనది. (ఆర్.సి.జి2-**27111/05**).

**12/12**– మోటారు రంగానికి కేంద్రమైన విజయవాడ నగరములో ఆసియాలోనే పేరెన్నికగన్న ఆటోనగర్ ఉన్నదనియూ, మరియు విజయవాడ నగరములో రవాణా రంగానికి క్రిష్ణలంక కేంద్ర బిందువు అయి వున్నందువలన ఈ ప్రాంతములో డ్రైయివర్లు, క్లీనర్లు, ఓనర్లు ఎక్కువగా నివశించుచున్నారనియూ, మరీ ముఖ్యముగా **14**వ డివిజన్ నందు అధిక శాతము లారీ వర్కర్లు వున్నారనియూ, సదరు లారీ వర్కర్లు యింతకు ముందు లారీలను ఎన్.హెచ్.-**5** ఫీడర్ రోడ్డులో నిలుపుచుండుట జరిగేదనియూ, ఫీడరు రోడ్డులో గడ్డర్లు వేయుట వలన లారీలను నిలుపుచేయుటకు వీలులేక యిబ్బందికరముగా వున్నందున పై ప్రాంతములో నివశించుచున్న లారీ డ్రైయివర్లు మరియు క్లీనర్లు డ్యూటీలు మారునపుడు కొంత సమయము లారీలు నిలుపుకొనుటకు వీలుగా రామలింగేశ్వర నగర్‌లోని పాత డంపింగ్ యార్డులో అవకాశము కల్పించవలసినదిగా కోరుచూయున్న **14**వ డివిజన్ కార్పోరేటర్ గారైన శ్రీ యు.బహదూర్ గారి ప్రతిపాదననూ అందుపై ఆఫీసు వారి రిమార్కులు కోరుచూయున్న నెం.**566**, ది.**8-2-2007**న గల కౌన్సిల్ వారి తీర్మానమును చదవడమైనది.

అందుపై రామలింగేశ్వర నగర్, ఆర్.యస్.నెం.**54/5** నందు గల బరియల్ గ్రౌండ్‌కు ఆనుకొని య. **0.50** సెంట్ల స్థలమును లారీలు మరియు భారీ వాహనములను టెంపరరీగా పార్కింగ్ చేసుకొనుటకు గాను కేటాయించవచ్చునెడి ఆఫీసు సూచనను తగు నిర్ణయము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.జి2-**66367/2006**).

<u>శ్రీ యస్.పి.గ్రిటన్, **18**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

**13/13**– స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని, భారత జాతిరత్న, పూజ్యశ్రీ డా॥ బాబూ జవజ్జీవన్‌రామ్ గారి ''కాంస్య విగ్రహం'' **18**వ డివిజన్, గిరిపురం, నెహ్రూ నగర్ కూడలి అయిన శిఖామణి గారి సెంటర్ నందు విగ్రహం ప్రతిష్టించుట కొరకై,

కీ.శే॥ మున్నంగి జయపాల్ గారు **2005**లో శ్రీ జగ్‌బాబు సమతా కల్చరల్ అసోసియేషన్,

రి.నెం.**160/2005** విగ్రహ కమిటీని ఏర్పాటు చేసియున్నారు.

<u>ఈ యొక్క అసోసియేషన్ గవర్నింగ్ బాడీ</u>

1. శ్రీ గుడివాడ సునంద రావు – అధ్యక్షులు
2. శ్రీ చదువల ప్రసాద్ – కార్యదర్శి
3. శ్రీ దొండపాటి నెహేమియా – కోశాధికారి
4. శ్రీ దొండపాటి జాన్‌మిశ్రా
5. శ్రీ బి.యస్.జయరాజ్, ఎక్స్-యం.ఎల్.ఏ.,
6. శ్రీ గంగవరపు ఆదాం
7. శ్రీ బొంగరాల భాస్కర రావు
8. శ్రీ పాతూరి ఫైజక్
9. శ్రీ డొక్కా జీవరత్నం
10. శ్రీ కాకి రెడ్డియ్య
11. శ్రీ బోడా వెంకటేశ్వర రావు
12. శ్రీ పరసా ఏసురత్నం
13. శ్రీ మెరకపల్లి ప్రవీణ్ దాస్
14. శ్రీ మేదర విజయ భాస్కర్
15. శ్రీ కొండపల్లి కృపానిధి
16. శ్రీ మన్నే రామారావు
17. శ్రీ ఉడుముల రామారావు
18. శ్రీ జంపాన బాల కోటయ్య
19. శ్రీ కాటూరి మురళీబాబు
20. శ్రీ పి.ఎస్.ఆర్.కె.బ్రహ్మానందం
21. శ్రీ మద్దా లాజరస్
22. శ్రీ ఇందుపల్లి డేవిడ్ రాజు
23. శ్రీ మట్టా జయకర్ (న్యాయవాది)
24. శ్రీ పెదపూడి ఆదిశేష

మరియు గిరిపురం, న్యూ గిరిపురం, నెహ్రూ నగర్, బాడవపేట, ఉడ్‌పేట, కస్తూరిభాయి పేటల స్థానిక ప్రజలు మరియు భారత జాతి రత్న డా॥ బాబూ జగజ్జీవన్‌రామ్ గారి అభిమానులు అందరూ కలసి శ్రీ జగ్‌బాబు సమత కల్చరల్ అసోసియేషన్ వారి స్వంత ఖర్చులతో దళితజాతులే కాకుండా భారతదేశ ప్రజలందరూ గర్వించదగ్గ జాతీయ నాయకులు, భారత జాతిరత్న బాబూ జగజ్జీవన్‌రామ్ గారి కాంస్య విగ్రహంను **18**వ డివిజన్, గిరిపురం, నెహ్రూ నగర్ కూడలి అయిన శిఖామణి గారి సెంటర్ నందు విగ్రహ ప్రతిష్ట చేయుటకుగాను నగరపాలక సంస్థ వారి అనుమతి కోరియున్నారు.

శ్రీ బాబూ జగజ్జీవన్‌రామ్ గారు స్వాతంత్ర్య సమరంలో పాల్గొని అతి చిన్న వయసులోనే **1956**వ సం.ములో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విక్రమ్ యూనివర్శిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందియున్నారు.

**1929**వ సం.ములో లాహోర్ రావి నది ఒడ్డున జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశములో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సమక్షంలో భారతదేశానికి పూర్తి స్వాతంత్ర్యం కావాలని శ్రీ బాబూ జగజ్జీవన్‌రామ్ గారి ద్వారానే ప్రతిపాదించటం జరిగింది. అంతేకాక భారతదేశంలో అనేక కులాలు, మతాలు, సంస్కృతులు భాషలు కలిగిన సువిశాల భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించటానికి డా॥ బి.ఆర్.అంబేద్కర్ గారి నాయకత్వమున ఏర్పడిన రాజ్యాంగ రచనా సంఘానికి, దళిత జాతుల యొక్క హక్కులను, ఆర్టికల్ **17** నుంచి **330 – 342** వరకు ఉన్న దళిత వర్గాల అభివృద్ధి కొరకు డా॥ బాబూ జగజ్జీవన్‌రామ్ రూల్స్ కమిటీ (రాజ్యాంగ పరిషత్) సభ్యునిగా, ఉపాధ్యక్షులుగా ఆనాడు పొందుపరచిన హక్కులే ఈనాటికి దళితుల పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కారణం.

**1947**వ సం.ము భారతదేశానికి పూర్తి స్వాతంత్ర్యం ఏర్పడిన మొట్ట మొదటి గవర్నర్ జనరల్‌గా రాజగోపాలాచారి నియమించిన **14** మంది మంత్రులలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిగా బాబూ జగజ్జీవన్‌రామ్ గారు పనిచేశారు.

**1955**వ సం.ములో మద్రాసులోని ఆవడిలో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఎ.ఐ.సి.సి.) సమావేశంలో భారతదేశంలో కుల వ్యవస్థ పున్నంత వరకు దళితులకు రిజర్వేషన్లు కావాలని ప్రతిపాదించి ఆ యొక్క సమావేశంలో మెప్పించి, ఒప్పించిన ఏకైక నాయకులు శ్రీ బాబూ జగజ్జీవన్‌రామ్ గారు, ఎంతో గొప్ప చరిత్ర కలిగి ఎన్నో దళిత, పీడిత, బడుగు, బలహీన వర్గాల ఆరాధ్యుడు భారత జాతి రత్న డా॥ బాబూ జగజ్జీవన్‌రామ్ గారు.

ప్రపంచ చరిత్రలోనే **50** సం.ములు సుదీర్ఘంగా పరిపాలించిన ఏకైక పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన మహా నాయకుడు భారత జాతి రత్న డా॥ బాబూ జగజ్జీవన్‌రామ్ గారు భారతదేశానికి ఎంతో మంచి చట్టాలను దశ, దిశలా వ్యాపింపచేయటమే కాకుండా అనేక కీలక నిర్ణయాలను భారత ప్రభుత్వానికి అందిస్తూ ఉప ప్రధానిగా, ముఖ్య రక్షణ శాఖ మరియు రైల్వే శాఖ మంత్రిగా, ఆహార, వ్యవసాయ శాఖ మరియు ఉపాధి కమ్యూనికేషన్ మంత్రిగా పనిచేశారు.

ఇంతటి సుదీర్ఘ చరిత్ర కలిగిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, పూజ్యశ్రీ భారత జాతి రత్న డా॥ బాబూ జగ్జీవన్‌రామ్ గారి కాంస్య విగ్రహాన్ని విజయవాడ 18వ డివిజన్, గిరిపురం, న్యూ గిరిపురం, నెహ్రూ నగర్, బాడవపేట, ఉడ్‌పేట, కస్తూరిబాయి పేటల స్థానిక ప్రజలు మరియు భారత జాతి రత్న డా॥ బాబూ జగ్జీవన్‌రామ్ గారి అభిమానులు, అందరూ కలిసి గౌ॥ జగ్‌బాబు సమత కల్చరల్ అసోసియేషన్, రి.నెం.160/2005 వారి స్వంత ఖర్చులతో నిర్మించుకొనుటకు ముందుకొచ్చి యున్నారు. అంతేకాక దళిత జాతులే కాకుండా భారతదేశ ప్రజలందరూ గర్వించదగ్గ జాతీయ నాయకులు, భారత జాతిరత్న డా॥ బాబూ జగ్జీవన్‌రామ్ గారి ''కాంస్య విగ్రహం'' ను 18వ డివిజన్, గిరిపురం, నెహ్రూనగర్ కూడలి అయిన శిఖామణి గారి సెంటర్ నందు ''విగ్రహ ప్రతిష్ఠ'' చేయుటకు మన మున్సిపల్ కార్పొరేషన్ రోడ్స్ కూడలినందే అడిగియున్నందున త్వరగా పర్మిషన్ ఇవ్వవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

14/14- నగరములోని 'పార్కుల' (ఉద్యానవనాల) నిర్వహణను మెరుగు పర్చేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది. ప్రవేశ రుసుం పెంచకుండా యధాతథంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

15/15- కృష్ణలంక ప్రాంతములో మంచినీటి సరఫరాను మెరుగువర్చి సక్రమంగా అందించేందుకు చర్యలు తీసుకొనాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

16/16- బీసెంట్ రోడ్డులో కార్పొరేషన్‌పరంగా ట్రాఫిక్ విషయములో మార్పులు, చేర్పులు చేయాలని అధికారులు నిర్ణయించినట్లు తెలిసినది. దానిపై చర్చ జరిపి తగిన నిర్ణయం చేయాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

17/17- నగరపాలక సంస్థ పరిధిలోని పార్కులలో ప్రవేశ రుసుము పెంచాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలిసినది. రుసుము పెంచడం వలన కార్పొరేషన్ ఆదాయంలో ఏ రకమైన మార్పు వుండకపోగా ప్రజలపై భారం వేసిన వారమగుదుము. కావున ఇప్పుడు వున్న ప్రవేశ రుసుమును మాత్రమే వుంచి వసూలు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

18/18- గట్టు వెనుక ప్రాంతాలైన విద్యాధరపురం, భవానీపురము ప్రాంతాలలో మెరుగైన శాంతి భద్రతల పరిరక్షణకు ఈ ప్రాంతంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయవలసియున్నది. కావున ప్రస్తుతం ఉన్న వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిని తగ్గించి భవానీపురంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర హోమ్ శాఖను కోరుతూ ప్రతిపాదన చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

19/19- పెరిగిపోతున్న కేబుల్ టి.వి. ఛానళ్ళ రేట్లు వినియోగదారులపై భారం కాకుండా తగు చర్యలు గైకొనాలని ధరల పెరుగుదలను నియంత్రించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

20/20- 49వ డివిజన్‌లోని కంసాలి పేటలో గల విజయవాడ నగరపాలక సంస్థ తమ్మిన పోతరాజు ప్రాథమిక పాఠశాలను అప్పర్ ప్రైమరీ పాఠశాల స్థాయికి పెంచవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

21/21- నగరపాలక సంస్థ పాఠశాలల ఆస్తుల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనరు గారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**22/22–** బహుళ అంతస్థుల భవన నిర్మాణాలలో అనుమతులు నిబంధనల కనుగుణంగా జరిగేలా చర్యలు గైకొనాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**23/23–** కళల కాణాచి, సాహితీ సాంస్కృతిక కేంద్రం అయిన విజయవాడ నగరంలో ఔత్సాహిక కళాకారులు, గుర్తింపుపొందిన నాటక సమాజాల వారికి ప్రదర్శనల నిమిత్తం ప్రవేశ రుసుములో రాయితీ కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణారావు, **54**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**24/24–** **54**వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్‌లో ఇండ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ కొరకు (కార్పొరేషన్ ఎలాట్ చేసినవి) దరఖాస్తు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేసిన యెడల వారు బ్యాంకు లోను తీసుకొనుటకు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగుపడుటకు అవకాశము కలుగును. కనుక త్వరగా రిజిస్ట్రేషన్‌చేసి పట్టాలు యివ్వవలసినదిగా ప్రతిపాదించు చున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, **14**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**25/25–** **14**వ డివిజన్‌లోని స్క్రూ బ్రిడ్జి ప్రక్కన నూతనముగా నిర్మిస్తున్న ఎ.పి.ట్రాన్స్‌కో వారి సబ్–స్టేషన్ ప్రక్కన అక్కడ ప్రజలు కర్మలు నిర్వహించుటకు కర్మల షెడ్ మరియు బందరు కాలువలోనికి మెట్లు నిర్మించుటకు ప్రతిపాదన.

శ్రీమతి కోనేరు రమాదేవి, **9**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**26/26–** విజయవాడ కార్పొరేషన్ పరిధిలో ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ వారు వారి ఇష్టంవచ్చినట్లు ట్రాన్స్‌ఫారమ్స్ మరియు స్థంభాలు వేస్తున్నారు. దీని వలన ఎప్పుడైనా రోడ్డు వేస్తున్నప్పుడు స్థంభాలు కాని ట్రాన్స్‌ఫారమ్స్‌గాని మార్చవలసివస్తే డబ్బులు కట్టమని అడుగుచున్నారు. కనుక కార్పొరేషన్ పర్మిషన్ తీసుకొని వేయాలని ఈ విషయమై కౌన్సిల్‌లో చర్చించి ఒక నిర్ణయం చేయవలసినదిగా కోరుచున్నాను.

శ్రీమతి టి.డి.వి.నాగలక్ష్మి, **47**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

**27/27–** **47**వ డివిజన్ నందలి ''దమ్మాలపాటి రామారావు కూరగాయల మార్కెట్'' పేరును అక్కడ కూరగాయల మార్కెట్ కాక వేరే వ్యాపారములు నిర్వహిస్తున్న దృష్ట్యా ''దమ్మాలపాటి రామారావు మున్సిపల్ కాంప్లెక్స్''గా మార్పు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**28/28–** కృష్ణలంక భ్రమరాంబపురం నందు గల పద్మావతి ఘాట్ ప్రాంతములో లోగడ వున్న ''బాబూ జగజ్జీవన్‌రామ్ ఎలిమెంటరీ స్కూలు'' ప్రస్తుతం వాంబే కాలనీలో అద్దె గదిలో నడచుచున్నది. ఈ స్కూలు నందు **200** మంది విద్యార్థులు చదువుచున్నారు. ఈ స్కూలు గవర్నమెంట్ వారిచే గుర్తింపబడి, ఎయిడ్‌ను కూడా కలిగివున్నది. కావున స్థానిక పేద విద్యార్థుల సౌకర్యార్థము ''బాబూ జగజ్జీవన్‌రామ్ ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూలు''కు వాంబే కాలనీ నందు గాని, పరిసర ప్రాంతము నందు గానీ వారి స్కూలు నిర్మాణం నిమిత్తము స్థలమును ప్రభుత్వ ఉత్తర్వులకు, షరతులకు లోబడి కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ మరియు
శ్రీ జి.కోటేశ్వర రావు, **29**వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:

**29/29–** జి.ఓ.**68** గురించి చర్చించి సరియైన నిర్ణయం తీసుకోవాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్; శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ మరియు శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన :-

30/30- విజయవాడ నగరంలో వృద్ధుల, వితంతువుల వికలాంగుల మరియు చేనేత వివిధ లబ్దిదారుల ఎంపికకు గ్రామ కమిటీలను ఏర్పాటుచేసి, గ్రామ కమిటీల నిర్ణయం మేరకు ఎంపిక చేసే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రతి గ్రామ కమిటీలలో జరిగిన సమావేశములో అర్హులైన అభ్యర్థులను నిర్ణయించడం జరిగినది. ముఖ్యంగా వితంతువుల విషయములో భర్త మరణ ధృవీకరణ పత్రం లేనివారు చాలా మంది ఉన్నారు. భర్తలు చనిపోయినటువంటి మహిళలు పేదవారు అగుట వలన మరణ ధృవీకరణ పత్రము తీసుకోలేకపోయినారు. భర్తలు చనిపోయి 20 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు చాలా మంది వితంతువులు డెత్ సర్టిఫికెట్ పొందలేక పోయినారు. పవిత్ర భారతదేశములోని స్త్రీలు భర్త చనిపోకుండా ప్రభుత్వము ఇచ్చే పింఛన్ల కోసం ''భర్త చనిపోయినాడని చెప్పే మహిళలు ఈ దేశంలో లేరు'' అని చెప్పడం అతిశయోక్తి కాదు. భర్తను కోల్పోయిన మహిళలు నిరాధారణకు గురై దుర్భర జీవితం గడుపుచున్నందున, భర్తలు చనిపోయిన మహిళలకు డెత్ సర్టిఫికెట్ లేకపోయినా పింఛన్లు ఇచ్చే విధానాన్ని కొనసాగించవలసినదిగాను, అలాగే వయస్సు నిర్ధారణ రేషన్ కార్డులు మరియు ఓటు కార్డు ఆధారంగా చేయరాదని, రేషన్ కార్డులలోని వయస్సులు, పేర్లు చాలా వరకు సరిగా లేనందున, గ్రామ కమిటీలచే అర్హులైన వారందరికీ పింఛన్లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

31/31- 59వ డివిజన్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ కంద్రిక కాలనీ నందు గల ప్లాట్ నెం.1545 ప్రక్కన కార్పొరేషన్‌కి సంబంధించిన 80 గజాల స్థలంను స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు రామాలయం దేవాలయం నిర్మాణమునకు కేటాయించుటకు తగు నిర్ణయం కొరకు ప్రతిపాదించడమైనది.

32/32- 59వ డివిజన్‌లోని డ్రైనేజి పంపింగ్ స్టేషన్‌లో ఆఫీసు నిర్వహణ కొరకు రూము లేకపోవుట వలన సామానులు పోవుట వలన ఇబ్బంది పడుతున్నారు. కనుక రూము నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

33/33- మన్యం వీరుడు, విప్లవ యోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహమును దాతల సహకారంతో 53వ డివిజన్ పరిధిలోని బుడమేరు రెండు వంతెనల మధ్యలో ప్రతిష్టించుటకుగాను అనుమతి కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

34/34- జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం., పథకంలో భాగంగా పక్కా గృహాల నిర్మాణానికి అర్హులైన పేదలను గుర్తించడానికి అన్ని డివిజన్లలోను ఇళ్ళులేని నిరుపేదల జాబితా రూపొందించుటకు తగు సర్వే చేపట్టాలని మరియు ఇళ్ళను కేటాయించాలని కోరుతూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారి జాబితా రూపొందించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

35/35- నగరంలోని చిరు వ్యాపారులపై భారం మోపుతున్న ఆశీళ్ళ వసూళ్ళను, ఆశీళ్ళ కాంట్రాక్టును రద్దుపర్చవలసినది గాను, ఆశీళ్ళ వసూలుకు అవకాశం కల్పించే స్థాయీ సంఘము తీర్మానము నెం.223, తేది: 19-10-2006 మరియు తీర్మానము నెం.341, తేది: 3-2-2007లను రద్దుపరచి, హాకర్లు సంవత్సరానికి రూ.50/-ల చొప్పున నేరుగా నగరపాలక సంస్థకు చెల్లించే పద్ధతిని ప్రవేశపెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

36/36- నగరపాలక సంస్థ పరిధిలో వున్న వివిధ డివిజన్లలో ఆ ప్రాంత ప్రజల ఆర్థిక స్థితి, వ్యత్యాసాలనుబట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఛార్జీలను నిర్ణయించి అమలు జరపాల్సిందిగా కౌన్సిల్‌ను కోరుతూ ప్రతిపాదించడమైనది.

37/37- నగరంలో ఎస్.జె.ఎస్.ఆర్.వై., స్కీము ద్వారా స్వయం ఉపాధి కోసం వ్యక్తిగత ఋణాల మంజూరుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**38/38–** నగరంలోని వివిధ డివిజన్‌లలో రజక వృత్తిదారుల వినియోగార్థం దోబీఘాట్లలో వసతులు కల్పించడం మరియు కొత్తగా దోబీఖానాల నిర్మాణం చేపట్టేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కౌన్సిల్‌ను కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ జి.కోటేశ్వర రావు, **29**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :–

**39/39–** విద్యాధరపురంలోని ప్రజలకు అందుబాటులో రైతు బజారు లేనందున, అధిక ధరలకు కూరగాయలు కొనుగోలు చేయవలసి వస్తుంది. ఈ ప్రాంతములో రైతు బజారు అవసరం వుంది. కావున, ఈ ప్రాంతములో రైతు బజారు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దాసరి దాస్ ప్రకాష్, **16**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :–

**40/40–** చలసాని నగర్ రాణిగారి తోటలోని **15, 16** డివిజన్‌లకు సంబంధించిన ఇళ్ళ పట్టాల సమస్య ఎంతో కాలముగా పెండింగ్‌లో వున్నది. కావున రాష్ట్ర ప్రభుత్వము వారితో మాట్లాడి ఎలాట్‌మెంట్‌దారులకు రూ.**30/–**ల చొప్పున, కొనుగోలుదారులకు **50/–**ల రేటు చొప్పున ఇళ్ళ పట్టాలు ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**41/41– 16**వ డివిజన్ చలసాని నగర్, రాణిగారి తోట ప్రాంతమునకు సంబంధించి కమ్యూనిటీ హాలు (కళ్యాణ మండపం) లేనందున, కళ్యాణ మండపం ఏర్పటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :–

**42/42–** నగరములోని వివిధ ప్రాంతాలలో ఆక్రమిత స్థలాల్లో నివాసం వుంటున్న వారికి ఇప్పటికే 'బి' ఫారంలు ఇచ్చివున్న వారికి పట్టాలిచ్చేందుకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**43/43–** సర్వ శిక్షా అభియాన్ ద్వారా తరగతి గదుల నిర్మాణం చేపట్టాల్సిందిగా గతంలో ప్రతిపాదించి తీర్మానము చేసినా, ఆ దిశలో ఎలాంటి చర్యలు చేపట్టలేదు. విద్యా సంవత్సరం కొత్తగా ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఇప్పటికైనా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

**44/44–** నగరంలో దళితులకు, దళిత క్రైస్తవులకు శ్మశాన వాటికల నిమిత్తం స్థలం కేటాయించేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

**45/45–** రాబోయే విద్యా సంవత్సరంలో మరో కొన్ని స్కూళ్ళలో కొన్ని తరగతులను ఎంపిక చేసుకొని ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకోవల్సిందిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ బోయి సత్యబాబు, **37**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :–

**46/46–** గొల్లపాలెం గట్టు జెండా చెట్టు ఏరియా, జెండా చెట్టు వీధి నుండి హేమరాజ్ వీధి వరకు రిటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

**47/47–** షేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్య శాలను **2006**వ సం.ములో ప్రారంభించి గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ కొరకు ప్రారంభించినది. నిరుపయోగంగా వున్నది. కావున ఆపరేషన్ థియేటర్‌కి కావలసిన వైద్యులను మరియు సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయించి గర్భిణీ స్త్రీలకు వైద్య సౌకర్యం మెరుగుపర్చవలసినదిగా ప్రతిపాదించట మైనది.

<u>శ్రీమతి మరిపాల సత్యవతి, **58**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :–

**48/48–** ''జననీ సురక్ష ప్రసూతి ప్రయోజన పథకము'' ను నగరపాలక సంస్థ హాస్పిటల్స్ నందు వెంటనే అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

**49/49-** మన నగరపాలక సంస్థ నందు **5** సం.ములకు పైబడి పనిచేయుచున్న ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లను జి.ఓ. ప్రకారం పర్మినెంట్ చేయాలని అందుకుగాను లిస్టును తయారుచేసి గవర్నమెంటు (ఆంధ్రప్రదేశ్) కు పంపవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

<u>తీర్మానము నెం.**36**</u> <u>తేది: **2-5-2007**</u>

<u>అంశము :</u>

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

నగరపాలక సంస్థ పరిధిలో వున్న వివిధ డివిజన్లలో ఆ ప్రాంత ప్రజల ఆర్థిక స్థితి, వ్యత్యాసాలనుబట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఛార్జీలను నిర్ణయించి అమలు జరపాల్సిందిగా కౌన్సిల్‌ను కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>తీర్మానము</u>:- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

సం./- మల్లికా బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

...

శ్రీ సిహెచ్.బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

50/50- నగరంలో అపార్టుమెంట్లలో సోలార్ హీటర్ల ఏర్పాటు కొరకు భవన నిర్మాణ అనుమతుల సమయంలో నెడ్ క్యాప్ (NEDCAP) వారు వసూలు చేస్తున్న డిపాజిట్‌లను నగరపాలక సంస్థకు బదలాయించాలని, ఈ డిపాజిట్లను వసూలు చేసే అధికారం నగరపాలక సంస్థకే కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

51/51- నగరంలోని కొన్ని ప్రాంతాలలో ఆస్తి పన్ను విధింపులో జోన్లను మార్చుతూ పన్నులను సవరించడం వలన ప్రజలపై అధిక భారం పడుతున్నందున, గతంలో జోన్ల నిర్ణయంలో జరిగిన పొరపాట్లను సవరించే పేరుతో పాత జోన్లను మార్చరాదని కోరుతూ ప్రతిపాదించడమైనది.

52/52- భూగర్భ డ్రైనేజి కనెక్షన్ల కొరకు వసూలు చేయు రోడ్డు రెస్టోరేషన్ ఛార్జీలను రూ.2,500/-లకు పెంచుతూ అధికారులు యిచ్చిన ఉత్తర్వులు (చీఫ్ ఇంజనీరు- ఆర్.సి.ఇ9-18856/07, తేది: 1-3-2007) ఉపసంహరించి గతంలో ఉన్న పాత రేట్ల ప్రకారం వసూలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

53/53- 49వ డివిజన్ పాత రాజ రాజేశ్వరీపేట నూర్ మహమ్మద్ ఉర్దూ స్కూలును ప్రాథమిక స్థాయి నుండి అప్పర్ ప్రైమరీ పాఠశాలగా పెంచాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

అలాగే ఉర్దూ స్కూలు ప్రాంగణంలోని పాఠశాల స్థలాన్ని ఆక్రమణలకు గురికాకుండా, ఆక్రమణలను తొలగించి ప్రహరీ గోడను నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

54/54- నగరంలో టైఫాయిడ్ జ్వర నిర్మూలనకు తగు చర్యలు గైకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చెరుకూరి కృష్ణకుమార్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

55/55- 5వ డివిజన్‌లోని మాచవరం డౌన్‌లో గల కాటూరి వారి వీధి 33 అడుగులు కలదు. కాని ఈ రోడ్డు దక్షిణం ఏలూరు రోడ్డు వైపు 8 అడుగులు మాత్రమే యున్నది. ఈ రోడ్డు దేవబోయిన లక్ష్మి శారద, భర్త పాండు రంగారావు గారి ఇంటి వద్ద టర్నింగ్ చాలా చిన్నదిగా వున్నది. ఈ రోడ్డులో వారు కోరగా దేవబోయిన లక్ష్మి శారద గారు 28.5 చ.గజాల స్థలము రోడ్డుకి ఇవ్వటానికి సమ్మతించినారు. కావున ఆ స్థలంనకు రిజిస్ట్రేషన్ రేటు ఇప్పించవలసినదిగా వారు అడిగినారు. కావున వెంటనే ఆ డబ్బు చెల్లించి ఆ స్థలం ప్రజల ఉపయోగార్థం రోడ్డు వెడల్పు (టర్నింగ్) చేయించవలసినదిగా కోరుచు ప్రతిపాదించడమైనది.

56/56- 5వ డివిజన్‌లోని మారుతీనగర్, మాచవరం, మాచవరం డౌన్ ప్రాంతములో గల 5 మరియు 6 డివిజన్‌లకు వాటర్ చాలక ఇబ్బంది పడుచున్నారు. కావున ఈ ప్రాంతములో 3 లక్షల గ్యాలన్సు రిజర్వాయర్ నిర్మించవలసినదిగా కోరుచు ప్రతిపాదించటమైనది.

57/57- ఎగ్జిక్యూటివ్ క్లబ్ ఎదురు ఆటోనగర్ పోవు రోడ్డు (గురునానక్ రోడ్డు) చాలా ట్రాఫిక్‌గా నున్నందున ఆ రోడ్డును 100 అడుగుల రోడ్డుగా నిర్మించి సెంట్రల్ డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వెంటనే నిర్మించవలసినదిగా కోరుచు ప్రతిపాదించటమైనది.

దీ.27-04-2007 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

58/58- ముత్యాలంపాడు శ్రీనగర్ కాలనీ వాసుల సంక్షేమ సంఘం (RWA) సెక్రటరీ శ్రీ కె.జి.రామారావు గారు వారి సంఘం కొరకు ఆఫీసు వసతి ఏర్పాటు చేయతలచి, శ్రీనగర్ కాలనీ మొదటి రోడ్డులో గల యింటి నెం.21-10-76బి గల రేకుల షెడ్డుకు పడమర వైపున గల ఖాళీ స్థలము కేటాయించవలసినదిగా మునిసిపల్ కమీషనర్ వారిని కోరియున్నారు.

అందుపై సదరు స్థలము తనిఖీచేసి పరిశీలించగా, సదరు స్థలము సర్వే నెం.144 యింటి నెం.21-10-76బి పడమర వైపు శ్రీనగర్ కాలనీ మొదటి రోడ్డుకు ఆనుకొని యున్నది. సుమారు 75 చ.గ.లు సదరు స్థలము రోడ్డు వేయగా మిగిలిన స్థలముగా గుర్తించడమైనది. చుట్టు ప్రక్కల వారి నుండి మరియు యితరుల నుండి ఆక్రమణ కాకుండా ఉండేందుకుగాను మరియు ఈ స్థలములో ప్రస్తుతము ప్రజోపయోగమైన ప్రతిపాదన కార్పొరేషన్ తరపున లేనందున శ్రీ నగర్ కాలనీ వాసుల అర్జీ మేరకు, వారి సంక్షేమ సంఘం యొక్క ఆఫీసు వసతి ఏర్పాటు చేసుకొనుటకు సరిపడు సుమారు 37 చ.గ.లు (17'x 20') స్థలమును కార్పొరేషన్ వారు విధించిన షరతులకు లోబడి వారి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకొను విషయములో కౌన్సిల్ వారి అభిప్రాయము కొరకు కౌన్సిల్ ముందుంచడమైనది.
(ఆర్.సి.జి1-20125/2007).

59/59- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.3, తేది: 13-4-2007ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.324, తేది: 26-7-2001 ప్రకారము షెడ్యూలు తెగల వారికి షాపు నెంబర్లు: 14, 29 మరియు 43 రిజర్వు చేయబడినవి.

గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.ఎం.యస్. నెం.253 ఎం.ఎ., తేది: 2-4-1993 ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ కాంప్లెక్స్‌లలో 6% షాపులను షెడ్యూలు కులముల వారికి కేటాయించి ఏ విధమైన గుడ్‌విల్ గాని సెక్యూరిటీ డిపాజిట్ స్వీకరించకుండా చదరపు అడుగునకు రూ.2.50పై.లకు షాపులను కేటాయించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ హై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము డబ్ల్యు.పి.యం.పి. నెం.26643/2002 మరియు డబ్ల్యు.పి.యం.పి. నెం.21134/2002 నందు కాళేశ్వర రావు జనరల్ మార్కెట్ నందు షాపులు షెడ్యూలు తెగల వారికి జి.ఓ.ఎం.యస్. నెం.253 ఎం.ఎ., తేది:2-4-1993 ప్రకారము రిజర్వు చేయబడి వారికే కేటాయించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ హై కోర్టు నందు డబ్ల్యు పి.యం.పి. నెం.9349/2003 మరియు డబ్ల్యు.పి.యం.పి. నెం.7162/2003 నందు సి.వి.ఆర్. మరియు దర్శిపేట కాంప్లెక్స్‌ల నందు షాపులు షెడ్యూలు తెగల వారికి రిజర్వు చేయబడి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము తమకు కేటాయించవలసినదిగా దాఖలు చేసిన పిటీషను నందు కూడా ప్రస్తుత దరఖాస్తుదారులు ముగ్గురు వాదులై వున్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ గారు తమ లేఖ నెం.ఆర్.సి.ఎ1-290/2004, తేది: 11-8-2004 ద్వారా షెడ్యూలు తెగల వారికి కె.జి.మార్కెట్ మరియు సి.వి.ఆర్. కాంప్లెక్స్‌ల నందు రిజర్వు చేయబడిన షాపులను గవర్నమెంటు వారి ఉత్తర్వులు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి సూచన ప్రకారము కేటాయించవలసినదిగా 12 మంది మహిళల జాబితాను పంపడమైనది. సదరు జాబితా నందు కూడా ప్రస్తుత దరఖాస్తుదారుల పేర్లు ఉన్నవి.

కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ గారి రిమైండర్ లేఖ నెం.ఆర్.సి.ఎ1-290/2004, తేది: 24-1-2005 ద్వారా షెడ్యూలు తెగల వారికి కె.జి.మార్కెట్ మరియు సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందు రిజర్వు చేయబడిన షాపులను గవర్నమెంటు వారి ఉత్తర్వులు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి సూచన ప్రకారము ఈ ఆఫీసు వారిచే పంపబడిన జాబితా నుండి కేటాయించవలసినదిగా కోరడమైనది.

9 మందికి కె.జి.మార్కెట్టు నందు మరియు ముగ్గురుకి సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందు షాపులు కేటాయించవలసి యున్నది. ది.28-3-2007న అదనపు కమీషనర్ (రెవిన్యూ) గారి ఛాంబరు నందు సి.వి.ఆర్. కాంప్లెక్స్‌లోని మూడు షాపులకు లాటరీ నిర్వహించడమైనది. సదరు వివరములు ఈ దిగువన పేర్కొనబడినవి :

| షాపు నెం. | లీజుదారుని పేరు | షాపు విస్తీర్ణం చ.అడుగునకు | చ.అడుగునకు రేటు | నెలసరి అద్దె రూ. |
|---|---|---|---|---|
| 14 | శ్రీమతి బి.కోటి | 182 | రూ.2.50పై. | 455 |
| 29 | శ్రీమతి బి.ప్రమీల | 192 | రూ.2.50పై. | 480 |
| 43 | శ్రీమతి బాలమ్మ | 182 | రూ.2.50పై. | 455 |

కావున, సదరు సి.వి.ఆర్.కాంప్లెక్స్‌లోని సదరు మూడు షాపులను ఎస్.టి.మహిళలకు మూడు సంవత్సరములపాటు పైన పేర్కొనిన విధముగా లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయం కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.3, తేది: 13-4-2007 నందు ప్రతిపాదన తిరస్కరించుచూ యస్.టి. మహిళల మధ్య ఓపెన్ ఆక్షన్ ద్వారా షాపుల లీజును కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది.

కావున డిస్ట్రిక్టు కలెక్టరు గారి ఆదేశానుసారము మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము సదరు 3 షాపులను కలెక్టరు గారిచే పంపబడిన జాబితా నందు యస్.టి. మహిళలకు సి.వి.ఆర్.కాంప్లెక్స్ నందు కేటాయించవలసియున్నది.

కావున సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందలి 3 షాపులను యస్.టి. మహిళలకు 3 సంవత్సరములపాటు పైన పేర్కొనిన విధముగా లీజుకిచ్చు విషయములో స్థాయీ సంఘము వారు చేసిన తీర్మానముపై తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ7-6460/2001).

60/60- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.4, తేది: 13-4-2007ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అరండల్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు షాపు నెం.40 ఖాళీగా వున్నది. సదరు షాపు నెం.40 వ్యాపారము చేసుకునేందుకు తమకు కేటాయించవలసినదిగా ముగ్గురు అర్జీలు దాఖలు చేసియున్నారు.

సదరు షాపునకు గుడ్‌విల్‌గా రూ.2 లక్షలు మరియు అద్దెగా చదరపు అడుగునకు రూ.15/-ల చొప్పున ఆఫీసు వారు ధర నిర్ణయించినారు. సదరు షాపు యొక్క విస్తీర్ణము 275 చదరపు అడుగులు.

ది.26-3-2007న అదనపు కమీషనర్ (రెవిన్యూ) గారి ఛాంబర్ నందు సంప్రదింపులు నిర్వహించడమైనది. సదరు సంప్రదింపులకు ముగ్గురు అర్జీదారులు హాజరై ఈ క్రింది విధముగా గుడ్‌విల్‌ను ఆఫర్ యిచ్చినారు :

| వరుస నెం. | అర్జీదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ | షాపు యొక్క విస్తీర్ణము | చదరపు అడుగునకు రేటు | ఆఫర్ చేసిన గుడ్‌విల్ రూ. |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీ వెన్నెం రత్నారావు | 2 లక్షలు | 275 చ.అ. | 15/- | 4,85,000/- |
| 2. | శ్రీ ఎ.ఎస్.ఈశ్వర రావు | 2 లక్షలు | 275 చ.అ. | 15/- | 4,80,000/- |
| 3. | శ్రీ టి.వి.గురునాధ రావు | 2 లక్షలు | 275 చ.అ. | 15/- | 3,65,000/- |

వరుస నెం.1 శ్రీ వెన్నెం రత్నారావు గారు మిగిలిన వారికన్నా అత్యధికంగా రూ.4,85,000/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఐదు వేలు) మాత్రమే గుడ్‌విల్ ఆఫర్ యిచ్చినారు. గుడ్‌విల్ గా రూ.4,85,000/-లు మరియు రూ.24,750/-లు సెక్యూరిటీ డిపాజిట్‌గా డి.డి.రూపములో చెల్లించియున్నారు. అందుపై అరండల్ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని షాపు నెం.40ను 3 సంవత్సరములపాటు హెచ్చు పాటదారు శ్రీ వెన్నెం రత్నారావు గారికి లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయం కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

అందుపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.4, తేది: 13-4-2007 నందు ప్రతిపాదన తిరస్కరించుచూ షాపుల లీజును ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించవలసినదిగా తీర్మానించియున్నారు.

అందుపై తెలియచేయునది ఏమనగా సదరు షాపు నెం.40 అరండల్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు శ్రీ కె.అశోక్ కుమార్ గారికి ది.1-9-99వ సంవత్సరములో లీజుకివ్వడమైనది. సదరు లీజుదారుడు అద్దె చెల్లించక 2001 జనవరి సంవత్సరము నుండి పరారీలో ఉన్నాడు. సదరు షాపును విజయవాడ నగరపాలక సంస్థ స్వాధీనపరుకొనడమైనది. సదరు షాపు నెం.40ను రూ.75,000/-లకు గుడ్‌విల్‌గాను మరియు రూ.3,500/-లు నెలసరి అద్దెకు లీజుకివ్వవలసినదిగా శ్రీ సిహెచ్.ఫ్రాన్సిస్ గారు ది.21-2-2007న అర్జీ దాఖలు చేసియున్నారు. తదనంతరము సంప్రదింపులు నిర్వహించగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ.2,00,000/-లకన్నా అదనముగా రూ.2,85,000/-లు వచ్చియున్నది. ఇది ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్‌పై షుమారుగా 143% అధికము.

కావున అరండల్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు సదరు షాపు నెం.40ను అత్యధిక గుడ్‌విల్ రూ.4,85,000/-లకు పాడిన శ్రీ వెన్నెం రత్నారావు గారికి నెలకు రూ.4,125/-లు అద్దెపై 3 సంవత్సరముల పాటు లీజుకిచ్చు విషయములో స్థాయీ సంఘము వారు చేసిన తీర్మానముపై తగు నిర్ణయం చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ7-17179/2007).

61/61- శ్రీ బి.రఘురామయ్య సుందర్ టెక్స్‌టైల్స్ ప్రొద్దుటూరు వారి ధరఖాస్తులో విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మ్యా కాశేశ్వరరావు జనరల్ మార్కెట్ లోని మొదటి అంతస్తునందు గల బ్లాకు నెం.1 మరియు 2లలో 3000 చ.అ.విస్తీర్ణము కలిగిన కార్పెట్ ఏరియాను రూ.4,00,000/- గుడ్‌విల్ మరియు చ.అ.ఒక్కింటికి నెలకు రూ.8/- చొప్పున అద్దెపై 3 సం.ల లీజు కాలములో కేటాయించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.435 ది.15.3.07 ప్రకారము ధరఖాస్తుదారునితో నెగోషియేషన్స్ చేసిన తదుపరి నిర్ణయము కొరకు తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించివున్నారు.

అందుపై ది.15.3.07 శ్రీ చిట్టూరి రవి కుమార్‌గారు పై బ్లాకులకు గుడ్‌విల్ క్రింద రూ.5,00,000/-లు మరియు చ.అ.ఒక్కింటికి నెలకు రూ.8.50 పైసలు చెల్లించగలననియూ కనుక తనకు కేటాయించమని కోరుతూ వచ్చిన ధరఖాస్తుపై శ్రీ చిట్టూరి రవి కుమార్‌గారిని సెల్ ఫోన్ ద్వారా సంప్రదింపులకు ఆహ్వానించగా సదరు చిట్టూరి రవి కుమార్‌గారు వాస్తు సరిగా లేదని వ్యాపార యోగ్యముగా లేదని కనుక బ్లాకులలో వ్యాపారము చేసే ఉద్దేశ్యమునకు మార్చుకున్నానని సంప్రదింపులకు వచ్చుటకు నిరాకరించినారు.

శ్రీ బి.రఘురామయ్య, సుందర్ టెక్స్ టైల్స్, ప్రొద్దుటూరు వారిని సెల్ ఫోన్ ద్వారా సంప్రదింపులకు ఆహ్వానించగా సదరు గుడ్‌విల్ క్రింద రూ.4,00,000/- చ.అ. ఒక్కింటికి నెలకు రూ.5/-లు చొప్పున వ్యాపారము నిర్వహించుటకు సిద్ధముగా వున్నానని గుడ్‌విల్ రూ.4,00,000/- కంటే ఎక్కువ చెల్లించలేనని తెలిపి వున్నారు.

సదరు విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచగా స్థాయీ సంఘమువారు వారి తీర్మానము నం.2, తేది. 13-4-2007నందు ప్రతిపాదనను తిరస్కరించుచు షాపుల లీజును ఓపెన్ ఆక్షనుద్వారా కేటాయించవలసినదిగా తీర్మానించినారు. అందుపై కౌన్సిలువారికి

తెలియజేయునదేమనగా శ్రీ బి.రఘురామయ్య, సుందర్ టెక్స్టైల్స్ ప్రొద్దుటూరు గారికి ప్రస్తుతము ఖాళీగావున్న బ్లాకు నెం.1 మరియు 2లలో 3000చ.అ. విస్తీర్ణము కలిగిన కార్పెట్ ఏరియాను రూ.4,00,000/- గుడ్‌విల్ మరియు చ.అ. ఒక్కింటికి నెలకు రూ.8/- లు చొప్పున అద్దెపై 3 సంవత్సరముల కాలము లీజుకు కేటాయించుటకు ఈ క్రింది కారణముల దృష్ట్యా సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము పున: పరిశీలన చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవటమైనది.

1. కాశేశ్వరరావు జనరల్ మార్కెట్ నూతన కాంప్లెక్సు నిర్మించి నప్పటినుండి మొదటి అంతస్తులోని షాపులు అన్నియు ఖాళీగా యున్నవి.
2. సదరు షాపులను భర్తీ చేయుటకు ది.6-1-04, 20-1-04, 20-2-04, 20-7-04, 4-3-05, 18-2-06, 4-7-06 మరియు 14-11-06 న టెండరు కం-ఓపెన్ ఆక్షన్ పెట్టినప్పటికీని షాపులు నిండలేదు.
3. సదరు షాపులు నిండక పోవుటచే కార్పొరేషనుకు కాంప్లెక్సులపై రావలసిన ఆదాయము రావటము లేదు.
4. షెడ్యూలు కులములు మరియు షెడ్యూలు తెగల వారు ఆక్షన్‌లో తీసుకున్న షాపులు కూడా మిగతా షాపులు భర్తీ కానిచో వారికి వ్యాపారము ఉండదనే కారణముతో స్వాధీనము చేసుకొనుటకు నిరాకరించుచున్నారు.
5. సదరు పైన షాపులు ఖాళీగా ఉండుటచే అజమాయిషీ లేక అసాంఘీక శక్తులు చేరి పేకాట ధూమపానము మరియు ఇతర కార్యకలాపములకు నిలయముగామారి మిగతా వ్యాపారస్తులకు అసౌకర్యము కలిగించుటయే గాక రాత్రి సమయములందు బాటసారులను బయపెట్టి వారిని దోపిడి చేయుచున్నట్లుగా కూడా సమాచారము పలు సార్లు న్యూస్ పేపర్లలో కూడా రావటం జరిగినది.

కావున పై విషయముల దృష్ట్యా సదరు షాపులను ఎలాట్ చేసినయెడల కార్పొరేషన్‌కు ఆదాయము పెరిగి యిలాంటి కార్యక్రమములకు అవకాశము లేకుండా పోవును.
(ఆర్.సి.ఎ4-3468/99)

సెక్రటరీ ఇన్‌ఛార్జి, 23/4/07
విజయవాడ నగరపాలక సంస్థ.
23.4.07
M2
23/4

దీ.27-04-2007 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

* * *

<u>సంతాప తీర్మానము</u> :-

విజయవాడ నగరపాలక సంస్థ మాజీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నేత, సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, పి.సి.సి. సభ్యుడిగా మరియు చిట్టి కేంద్ర కాంగ్రెస్ కార్యాలయ మాజీ అధ్యక్షులుగా పనిచేసిన కీ॥ శే॥ అడ్డూరి రాములు గారు ది.07-04-2007న స్వర్గస్తులైనారు. వారి మృతిపట్ల యీ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

:: 2 ::

1/1 ధృవపరచడమైనది

2/2 ప్రశ్నలు - జవాబులు

అందరు సభ్యుల ఆమోదముతో ఈ క్రింది అంశమును మొదటి అంశముగా చర్చించటమైనది.

62/62 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

అందరు సభ్యుల ఆమోదముతో ఈ క్రింది అంశమును రెండవ అంశముగా చర్చించటమైనది.

7/7 - పరిశీలనార్థము వాయిదా వేయడమైనది.

3/3 - ఈ అంశముపై డిప్యూటీ మేయరు గారి అధ్యక్షతన అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో కమిటీని ఏర్పాటు చేస్తూ, కమిటీ రిపోర్టును తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

4/4 - జి.ఎస్. రాజు రోడ్డు, జింఖానా క్లబ్ ఎదురుగా వున్న డివైడర్ చివరి భాగమున విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకుగాను సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల వారి అనుమతిని తీసుకొని విగ్రహమును ఏర్పాటు చేసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

5/5 - 'లా' ఆఫీసర్ నియామకాలు ఆయా స్థానిక సంస్థల నిర్ణయముల ప్రకారం జరగాలని ఈ కౌన్సిల్ అభిప్రాయపడుతుంది. సదరు నియామకాలలో రిజర్వేషన్స్ ఏ విధంగా కల్పించాలనే విషయమై తగు ఇన్‌స్ట్రక్షన్స్ జారీ చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

6/6 - ప్రస్తుతమున్న దరఖాస్తుదారుల ఆఫరును రిజర్వుచేస్తూ, ఓపెన్ ఆక్షన్ నిర్వహించి రిజర్వుచేసిన ఆఫరు కంటే హెచ్చు పాట వచ్చినచో పాటదారునకు షాపులు కేటాయించవలసినదిగాను లేనిచో రిజర్వు చేసిన దరఖాస్తుదారునకు షాపులు కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది.

8/8 - క్షేత్రయ్య మరియు సిద్దేంద్రయోగి వార్ల చిత్ర పటములను తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రము నందలి వేదికకు ఇరు ప్రక్కల ఉన్న మార్గముల వద్ద వారి సొంత ఖర్చులతో ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించుచూ ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

9/9 - వాయిదా వేయడమైనది.

10/10 - పటమటలంకలో "నేతాజి" వీధిగానే పిలువబడుచున్న వీధికి నేతాజి వీధిగానే కొనసాగించుటకు నిర్ణయిస్తూ, ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేయడమైనది.

11/11 - రెండవ కరకట్ట ఎలైన్‌మెంట్‌కు స్థలం పోగా మిగిలిన స్థలమును క్రైస్తవ మరియు దళిత క్రైస్తవ స్మశాన వాటికకు కేటాయించుటకు తీర్మానించడమైనది.

12/12 - వాయిదా వేయడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభ ది.28-04-2007 తేదీ శనివారము మధ్యాహ్నము గం.2.30 ని॥లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

★★★

:: 3 ::

ది.28-04-07న మధ్యాహ్నము గం.2.30ని॥లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులు అందరూ సభకు హాజరైనారు

1) శ్రీ వెంకట సత్యనారాయణ, 2) శ్రీ ముసునూరు సుబ్బారావు, 3) శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్,
4) శ్రీమతి తాడి శకుంతల, 5) శ్రీమతి కోనేరు రమాదేవి, 6) శ్రీ బుద్దా జగన్నాధం,
7) శ్రీ యలకల చలపతి రావు, 8) శ్రీమతి కోళ్ళ సుధారాణి, 9) శ్రీ షేక్ కరిముల్లా,
10) శ్రీమతి చిలకా సలోమి, 11) శ్రీ నూకల నాగేశ్వర రావు, 12) శ్రీమతి దుట్టా వెంకట మహాలక్షి,
13) శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 14) శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి, 15) శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి,

కో-ఆప్టెడ్ సభ్యులు : శ్రీ సంపర రామమోహన రావు, శ్రీమతి చలపాటి లలితాదేవి మరియు
ఎక్స్-అఫిషియో సభ్యులు : నలుగురు సభ్యులు హాజరుకాలేదు.

సభకు మేయరు గారు శ్రీమతి మల్లికా బేగం అధ్యక్షత వహించినారు.

13/13 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

14/14- ప్రతిపాదన ఆమోదించడమైనది.

15/15 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

అందరు సభ్యుల ఆమోదముతో 17వ అంశము చర్చించటమైనది.

17/17 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

పై అంశము తదనంతరము సభాధ్యక్షుల వారైన మేయరు గారు సభను 30 ని॥లపాటు విరామము ప్రకటించినారు.

సభాధ్యక్షులు మేయరు గారి అనుమతితో విరామానంతరము డిప్యూటీ మేయరు గారు శ్రీమతి అన్నే ప్రసన్న గారు సభకు అధ్యక్షత వహించినారు.

16/16 బీసెంట్ రోడ్డు నందలి వ్యాపారస్తులు మరియు హాకర్స్‌తో పలు దఫాలు అధికారులు జరిపిన చర్చల వివరాలు, తీసుకున్న నిర్ణయాలు అన్ని పక్షాల ఫ్లోర్ లీడర్లు మరియు స్థానిక కార్పోరేటర్‌కు తెలియచేసిన అనంతరం వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తగిన మార్పులు, చేర్పులు చేయుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

18/18 ప్రతిపాదన ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

19/19 గౌరవ సభ్యులు ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకొనడమైనది.

20/20 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

21/21 ప్రతిపాదన ఆమోదించడమైనది
22/22 ప్రతిపాదన ఆమోదించడమైనది
23/23 ప్రతిపాదన ఆమోదించడమైనది
24/24 ప్రతిపాదన ఆమోదించడమైనది

25/25 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

26/26 ప్రతిపాదన ఆమోదించడమైనది
27/27 ప్రతిపాదన ఆమోదించడమైనది

28/28 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

:: 4 ::

29/29 - వాయిదా వేయడమైనది

30/30 - ప్రతిపాదన ఆమోదించడమైనది

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.2-05-07 తేదీ బుధవారము మధ్యాహ్నము గం.2.30ని॥లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారైన డిప్యూటీ మేయరు గారు ప్రకటించినారు.

★★★

ది.2-05-07న మధ్యాహ్నము గం.2.30ని॥లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులు అందరూ సభకు హాజరైనారు

1) శ్రీ వెంకట సత్యనారాయణ, 2) శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 3) శ్రీ మాగంటివెంకట నరసింహారావు, 4) శ్రీ యలకల చలపతి రావు, 5) శ్రీ నూకల నాగేశ్వర రావు, 6) శ్రీమతి దుట్టా వెంకట మహాలక్షి, 7) శ్రీ సామంతపూడి నరసరాజు, 8) శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి, 9) శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్, 10) శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి, 11) శ్రీ ఎరుబోతు రమణా రావు, 12) శ్రీ గోగుల రమణా రావు, 13) శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి, 14) శ్రీమతి మురిపాల సత్యవతి,
కో- ఆప్టెడ్ సభ్యులు : శ్రీ సంపర రామ మోహన రావు, శ్రీ కోరాడ విజయకుమార్, శ్రీమతి చలపాటి లలితాదేవి,
ఎక్స్-అఫిషియో సభ్యులు: ముగ్గురు శాసన సభ్యులు హాజరు కాలేదు.
శ్రీ లగడపాటి రాజగోపాల్, యం.పి., గారు సభకు హాజరైనారు.

సభకు మేయరు గారు శ్రీమతి మల్లికా బేగం అధ్యక్షత వహించినారు.

31/31 ప్రతిపాదన ఆమోదించడమైనది
32/32 ప్రతిపాదన ఆమోదించడమైనది

33/33 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

34/34 ప్రతిపాదన ఆమోదించడమైనది

35/35 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తగిన చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది ( ప్రతిపాధిత తీర్మానము) .

పై తీర్మానముపై సి.పి.ఐ. సభ్యులు తమ నిరసనను తెలియజేస్తు సభ నుండి వాకౌట్ చేసినారు.

పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ సిహెచ్.బాబూరావు, 55వ డివిజన్ మెంబరు గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీమతి కె.విమల కుమారి, 13వ డివిజన్ మెంబరు గారు బలపర్చినారు.

సవరణ తీర్మానము : ''ప్రతిపాదన ఆమోదించడమైనది''.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణకు అనుకూలముగా **14** మంది సభ్యులు, వ్యతిరేకముగా **18** మంది సభ్యులు ఓటు చేసినారు.

కావున, పై సవరణ తీర్మానము వీగిపోయినదని ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

36/36 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

37/37 ప్రతిపాదన ఆమోదించడమైనది

38/38 ప్రతిపాదన ఆమోదించడమైనది



39/39 - ప్రతిపాదన ఆమోదించుచూ జిల్లా కలెక్టరు గారికి రిఫర్ చేయడమైనది.

40/40 - ప్రతిపాదన ఆమోదించడమైనది

41/41 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

42/42 - ప్రతిపాదన ఆమోదించడమైనది

43/43 - ప్రతిపాదన ఆమోదించడమైనది

44/44 - ప్రతిపాదన ఆమోదించడమైనది

45/45 - ప్రతిపాదన ఆమోదించడమైనది

46/46 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

47/47 - ప్రతిపాదన ఆమోదించడమైనది

48/48 - ప్రతిపాదన ఆమోదించడమైనది

49/49 - ప్రతిపాదన ఆమోదించడమైనది

50/50 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

51/51 - ప్రతిపాదన ఆమోదించడమైనది

52/52 - ప్రతిపాదన ఆమోదించడమైనది

53/53 - ప్రతిపాదన ఆమోదించడమైనది

54/54 - తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది

55/55 - తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది

56/56 - తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది

57/57 - తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది

58/58 - తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది

59/59 - తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది

60/60 - తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది

61/61 - తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది

సభాధ్యక్షుల వారు సభను రాత్రి గం.**8.20** ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,

విజయవాడ నగరపాలక సంస్థ.